www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 5 మార్చి 2025
5
వైఎస్ఆర్

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్ష 64 కేంద్రాలలో నిర్వహించారు. రెగ్యులర్ అభ్యర్థులు 16,725 మంది దరఖాస్తు చేసుకోగా 16,099 మంది హాజరయ్యారు. 626 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షలకు 1,542 మంది హాజరు కావాల్సి ఉండగా 1,425 మంది హాజరయ్యారు. 117 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 18,267 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 17,524 మంది హాజరయ్యారు. 743 మంది గైర్హాజరయ్యారు. ఎటువంటి డీబార్లు నమోదు కాలేదు. ఆర్ఐఓ, ఆర్ఐ, ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంటల్ అధికారులు పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

కొప్పర్తిలోనే ఎంఎస్ఎంఇ పార్క్!

- కూటమి సర్కారుకు కేంద్రం ఝలక్
- మూడ్రోజుల్లో కేంద్ర కన్సల్టెన్సీ పర్యటన
- త్వరలో ఫీజిబిలిటీ రిపోర్టు అందజేత

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు కొప్పర్తి పారిశ్రామికవాడలోనే ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు కానుంది. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటుకు ముందుకు కదిలింది. ఇటీవల కొప్పర్తి ఎంఎస్ఎంఇ పార్కు పూర్వాపరాలను పరిశీలిస్తే 2023 డిసెంబర్ 20న అప్పటి వైసిపి ప్రభుత్వం జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామికవాడలోని 20 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు జిఒ. ఎంఎస్ నెంబర్ 129 జారీ చేసింది. అనంతరం ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. ఈలోపు సార్వత్రిక ఎన్నికలు రావడంతో భవన నిర్మాణాలు, ఇతర సాంకేతిక యంత్రాలు అమరిక తదితర ఏర్పాట్ల ప్రక్రియ నిలిచి పోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కూటమి అధికారం చేతులు మారింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే కొప్పర్తిలోని ఎంఎస్ఎంఇ పార్కును రాజధానికి తరలిస్తూ జిఒ.ఎంఎస్ నెంబర్ 56 జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తం కావడం తెలిసిందే. రాష్ట్రంలోని కూటమి సర్కారు నిర్వాకానికి కేంద్రం సహాయ నిరాకరణ చేసినట్లు తెలుస్తోంది. కొప్పర్తి పారిశ్రామికవాడలోనే ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటు చేయడం ఖాయమని తేలిపోయింది. కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి పారిశ్రామికవాడ అభివృద్ధి వైపు దృష్టి సారించింది. మూడ్రోజుల వ్యవధిలో గ్రాంట్ ఆధర్టన్ ఆధ్వర్యంలోని కన్సల్టెన్సీ కొప్పర్తి పారిశ్రామికవాడను సందర్శించాలని ఆదేశించింది. కన్సల్టెన్సీ పారిశ్రామికవాడలోని సదుపాయాలను పరిశీలించి ఫీజిబిలిటీ రిపోర్టును ఇవ్వనున్నట్లు సమాచారం. రిపోర్టు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి పారిశ్రామికవాడలో ఎంఎస్ఎంఇ పార్కును ఏర్పాటు చేయనుంది. కేంద్రం కొప్పర్తి పారిశ్రామికవాడను ఎంపిక చేసుకున్న సంగతి తెలిసిందే. అనంతరం కొప్పర్తి పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలను ఏర్పాటు చేయడంతోపాటు ఇంజినీరింగ్ విద్యార్థులకు సాంకేతిక సామర్థ్యాలను సంతరించుకునే నేరుకు శిక్షణ సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

రోడ్డు భద్రతా చర్యల ఆంక్షలు కఠినతరం

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప

జిల్లాలో ప్రజల ప్రాణ భద్రత కోసం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్‌తోపాటు ఎస్‌పి అశోక్‌కుమార్, డిటిసి కె. ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కఠినతరం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలని పేర్కొన్నారు. ఎన్ఫోర్స్‌మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని సంబంధిత ఇంజినీరింగ్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్‌లో వచ్చే డ్రైవర్ల సౌకర్యార్థం అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు నమోదు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలని చెప్పారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. సినిమా థియేటర్లలో.. లఘు చిత్రాల ద్వారా అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కె. ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, పీఆర్ ఎస్ఇ శ్రీనివాసులు రెడ్డి, డిఎంహెచ్ఒ నాగరాజు, ఆర్అండ్‌బి శాఖ అధికారులు, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ, విద్యుత్ ఎస్‌సి, అధికారులు, ప్రతినిధులు, కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు

మహిళా ఉద్యోగులకు క్రీడలు అవసరం

- ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మహిళా ఉద్యోగులకు మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వం కోసం క్రీడలు ఎంతో అవసరమని ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఎన్‌జిఒ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జియో వ్యాయామ కళాశాలలో మహిళలకు టెన్నికాయిట్, లెమన్ అండ్ స్పూన్, త్రో బాల్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించామని తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మహిళా విభాగం నాయకులు కృష్ణ కుమారి, జానకి, పద్మజ, లక్ష్మి, ప్రమీల జ్యోతి, ఎ.కె.పద్మ, అరుణమ్మ, గాయిత్రి, చందన, సంగీత, స్వర్ణలత, రోజా, పద్మ, ప్రసన్న లత యన్ గౌరీ, కె.శ్రేదేవి, బి. శాంతి, మల్లేశ్వరి, ఎన్‌జిఒ నాయకులు నిత్యపూజయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్ రెడ్డి, నాగార్జున, పద్మనాభం, విజయ్, మహిళా ఉద్యోగుల పాల్గొన్నారు.

నగరంలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి మార్నింగ్ విసిట్‌లో భాగంగా భగత్ సింగ్ నగర్ పార్క్, వినాయక నగర్ జిటిఎస్, కనుమలోపల్లి డంపింగ్ యార్డ్‌ను ఇంజినీరింగ్ అధికారులు, శానిటేషన్ విభాగా అధికారులతో కలిసి సందర్శించారు. జడ్‌పి ఆవరణలో ఉన్నటువంటి అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. **దోమల నివారణకు ఫాగింగ్..** నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు మలేరియా విభాగం విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణకు మంగళవారం మురుగు కాలవలలో ఫాగింగ్ నిర్వహించారు. డీ-సిల్టింగ్ కార్యక్రమంలో భాగంగా రవీంద్ర నగర్,మారుతి నగర్, టిటిడి కల్యాణ మండపం వద్ద చేశారు. ఫాగింగ్ పక్కిరిపల్లి, ఎంజే కుంటలో, స్ప్రేయింగ్ కార్యక్రమం అక్కాయపల్లి, మారుతి నగర్,రాధాకృష్ణ నగర్‌లో నిర్వహించారు.

మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప

మత్తుపదార్థాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని విసి హాలులో జిల్లాలో మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై. ఎస్‌పి అశోక్ కుమార్‌తో కలిసి జిల్లా స్థాయి యాక్షన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన నిఘా చర్యలు అవలంభించాలని తెలిపారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లను లక్ష్యంగా చేసుకుని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, మాదకద్రవ్యాలు విక్రయాలు జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడిన బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించాలని పోలీస్ శాఖకు సూచించారు. బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు పునరావాసం కల్పించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి జిల్లాలో ప్రతి మెడికల్ షాప్‌లో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసి నిషేధిత మందుల అమ్మకాలను అరికట్టడంతో పాటు 18 ఏళ్ల లోపు బాలలకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులు ఇవ్వబడవు అనే సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో ఈగల్ టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధకం, వాడకంపై ప్రత్యేక నిఘా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారాన్ని తెలిపేందుకు పోలీసు శాఖ ప్రత్యేక కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ : 112 లేదా 1972లకు కాల్ చేయవచ్చన్నారు. రిమ్స్ ప్రాంగణంలోని డిఅడిక్షన్ సెంటర్‌ను ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ హాస్టళ్లల్లో డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, చంద్రమోహన్, కస్టమ్స్ శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ శివ శంకర్, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ, విద్య, వైద్య, వ్యవసాయ, రవాణా, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్

ప్రవేశ పరీక్షతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - కడప

కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (అండర్ గ్రాడ్యుయేట్)తో ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జి.రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం దేశవ్యాప్తంగా నిర్వహించే సెంట్రల్ యూనివర్సిటీ అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష - 2025కు సంబంధించి మంగళవారం పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 190 పైగా సెంట్రల్ యూనివర్సిటీలు, స్టేట్ యూనివర్సిటీలు, ప్రయివేట్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలలో, ఐకార్ అనుబంధ వ్యవసాయ కళాశాలలో కోర్సులు, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశం కోసం నిర్వహించే ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు కలుగుతుందని అన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని, ఈనెల 22 వరకు రిజిస్ట్రేషన్ కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలు, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదివిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావొచ్చని తెలిపారు. కార్యక్రమంలో విద్య భారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.వి.కృష్ణా రెడ్డి, సైన్సు క్లబ్ గౌరవాధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసులు, గౌరవ సలహాదారు డా.బి.రామచంద్ర, అధ్యక్షుడు ఆర్.శ్రీ నివాసుల రెడ్డి, కార్యదర్శి విజయప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రాబల్లీ శివరాం,వైస్ ప్రిన్సిపల్ నిమేష్, సావిత్రి, రవి, నీలయ్య, విజయ్ కుమార్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప రైల్వేస్టేషన్‌లో మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహా ధర్నాకు జిల్లా, నగరానికి చెందిన మున్సిపల్ యూనియన్ నాయకులు, కార్మికులు పయనమయ్యారు. కడప రైల్వే స్టేషన్‌లో తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో 50 మంది వెళ్లారు. బుధవారం నిర్వహించే మహా ధర్నాలో వీళ్ల భాగస్వాములు కానున్నారు.

సైకియాట్రీ కాన్ఫరెన్స్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - కడప అర్బన్

థాయ్‌లాండ్‌లోని బ్యాంకాంగ్‌లో ఎపిసిరస్ సైంటిఫికా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించబోయే వరల్డ్ న్యూరోసైన్స్ అండ్ సైకియాట్రీ కాన్ఫరెన్స్-2025నకు యోగివేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ వేపరాల లాజర్‌కు సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ నుంచి ఆహ్వానం అందింది. రెండు రోజుల సదస్సులో డాక్టర్ లాజర్ 'డెమోగ్రాఫిక్ వేరియబుల్స్‌కు సంబంధించి కోవిడ్-19 గురై కోలుకున్న వ్యక్తుల క్షేమ, మానసిక ఆందోళన' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పిస్తారు. రష్యా, ఇండోనేషియా, ఈజిప్ట్, కెనడా ఇంకా పలు ప్రపంచ దేశాల నుంచి హాజరయ్యే పరిశోధకులతో డాక్టర్ లాజర్ తన పరిశోధన జ్ఞానాన్ని పంచుకుంటారు. అంతర్జాతీయ సదస్సుకు వెళుతున్న డాక్టర్ లాజర్‌ను విశ్వవిద్యాలయ విసి ఆచార్య ఫణతి ప్రకాష్ బాబు, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, అధ్యాపకులు, స్కాలర్లు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యాసాగర్ ఆర్థరైటిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని ప్రముఖ మోకాళ్ళ, కీళ్ల శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు మండలం ఎంపిపి ఎలిమెంటరీ స్కూల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. 150 మందికి పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా ఎక్సరే తీసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మోకాలు ఎక్సర్‌సైజులు, కీళ్ల నొప్పులు పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీ లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి - కడప అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో మహిళా సాధికారత వారోత్సవాలను పురస్కరించుకుని ఎస్‌పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నగరంలోని ఎస్‌వి డిగ్రీ కళాశాల విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్‌స్పెక్టర్ జి.ఈదురు బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్‌స్పెక్టర్ జి.ఈదురు బాషా మాట్లాడుతూ వక్తృత్వ పోటీల ద్వారా మహిళల సాధికారత, సమానత్వం, హక్కులు, మహిళా భద్రత వంటి అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. మహిళల హక్కుల పరిరక్షణ, భద్రతపై పోలీసులు నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. ఇలాంటి పోటీల వల్ల మహిళలలో నైతిక స్థైర్యాన్ని, మహిళల స్వీయ రక్షణ సామర్థ్యాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే సహాయం అందించేలా హెల్ప్‌లైన్ నంబర్లు వారికి తెలియజేసి, అత్యవసర సమయాల్లో కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో మహిళా పి.ఎస్ ఎస్.ఐ శ్రీని వాసులు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్ఐ శాంతమ్మ, పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివిద్దాం

ప్రజాశక్తి - గోపవరం : ఆడపిల్లలను చదివించి ఎదగనిస్తామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె. వినయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బద్వేల్ మండలంలోని తొట్టిగారిపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ వారోత్సవాల్లో మహిళలు ముఖ్యంగా స్త్రీలు మానసికంగా శారీరకంగా ఎటువంటి పోషకాహారం లోపాలు లేకుండా ఆరోగ్యం పైన శ్రద్ధ వహించాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ, అంగన్వాడీ సూపర్‌వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - కడప : జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8న శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. పూర్తి సమాచారం కోసం 08562-258622, 244622లలో సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగరాజురెడ్డి

ప్రజాశక్తి-చెన్నూరు : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ముండ్లపల్లెకు చెందిన ఎం.నాగరాజురెడ్డిని నియమించారు. పిసిసి అధ్యక్షులు షర్మిల ఆదేశాలతో డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమానికి సహక రించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ, పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎన్ తులసిరెడ్డికి ధన్యవాదాలు చెప్పారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నాగరాజురెడ్డి తెలిపారు.

డిజిపిని కలిసిన ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపి హరీష్ కుమార్ గుప్తాను మంగళవారం విజయవాడలో కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రత విషయంపై చర్చించారు.

కంటి చూపునకు ప్రాధాన్యత ఇవ్వాలి

- డాక్టర్ శశి బిందు

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యార్థులు కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చేలా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తగు శ్రద్ధ తీసుకోవాలని ఎల్‌విపిఇఐ వైద్యులు డాక్టర్ శశి బిందు తిప్పన్న సూచించారు. విద్యార్థులు కంటి ఆరోగ్యం కి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై నగరంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ క్యాంపస్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థులు తమ సంవత్స రాంత పరీక్షలకు సిద్ధ పడుతున్నారని చెప్పారు. ఈ సమయంలో కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ఎక్కువ గంటలు చదువుతూ ఉండే ఈ సమయం ఆందోళన, ఒత్తిడితో కూడుకున్నదన్నారు. సుదీర్ఘమైన అధ్యయన సెషన్లతో పాటు డిజిటల్ అభ్యాసం, స్క్రీన్ సమయం ఫలితంగా విద్యార్థులు కంటి అలసట బారిన పడుతున్నారని చెప్పారు. పొడి కళ్ళు, తలనొప్పులు, చెదిరిన చూపు, మైగ్రేన్ల వంటి లక్షణాలు సర్వసాధారణ సమస్యలవుతున్నాయన్నారు. పరీక్షకు తయారవుతున్న సమయంలో కంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికి సామర్థ్యాన్ని పెంచడానికి, సమగ్రమైన ఒక కంటి పరీక్ష చేయించుకోవడం అవసరమని తెలిపారు. 20-20-20 నిబంధన, ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలో ఉన్నదానిని 20 సెకన్ల పాటు చూడటం, తరచుగా రెప్పలు ఆర్పడం, వెన్నుముక సరైన భంగిమలో ఉంచడం, డిజిటల్ సాధనాన్ని పరిమితంగా ఉపయోగించడం, ఎయిర్ కండిషనింగ్ నేరుగా తగలకుండా జాగ్రత్త పడటం, బాగా వెలుతురు ఉన్న గాలి ప్రసరణ ఉన్న గదులలో కూర్చోవడం, శారీరక శ్రమ, నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడం, తగినంత నీరు ఇతర ద్రవాలు తీసుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న స్టెప్ సిఇఒ సాయిగ్రేస్

మహిళలకు యోగా ఉపయోగకరం

ప్రజాశక్తి - కడప

మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక మహిళ శక్తి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ వర్కర్లు, మెప్మా పరిధిలోని మహిళ సంఘాలకు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి గ్రేస్ మాట్లాడుతూ ప్రతి మహిళా యోగ తప్పకుండా చేయాలని సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా మహిళా, శిశు సంక్షేమ, మహిళా సాధికారిక అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ శరీరంలో జరిగే మార్పులను కొన్ని సిగ్నల్స్ ద్వారా మనకు కొన్ని అలెర్ట్‌ను ఇస్తుందని, అది గమనించి వెంటనే చర్యలు తీసుకుంటే చాలా వరకు రుగ్మతలను నివారించవచ్చునని తెలియజేశారు. మహిళ పని చేసే చోట, ఇంట్లో పనుల వల్ల చాలా ఒత్తిడికి లోనవుతూ ఉంటారని పేర్కొన్నారు. ఆ ఒత్తిడిని నివారించాలంటే యోగా అవసరమని సూచించారు. కార్యక్రమంలో యోగానిపుణులు డాక్టర్ ఆర్ రంగనాథరెడ్డి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలి కారణంగా ఎదురవుతున్న అనేక రుగ్మతలను నివారించగలిగే శక్తి, స్వస్థత కలిగించే శక్తి యోగాకు ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళల్లో మానసిక సామర్థ్యాన్ని పెంచడానికి యోగా చక్కటి సాధన అని తెలిపారు. అనంతరం మహిళల చేత యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ధ్యానం తదితర యోగ ప్రక్రియలను సాధన చేయిస్తూ వాటి ప్రయోజనాలను, వాటి వెనకున్న శాస్త్రీయ దృక్పథాన్ని వివరించారు. కార్యక్రమంలో డిహెచ్ఇడబ్ల్యూ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులు తరచూ గ్రంథాలయాన్ని సందర్శిస్తే మేథోశక్తి పెరుగుతుందని పరిశోధన కేంద్రం పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి పేర్కొన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని మంగళవారం కడప నగరంలోని సాయిపేట పురపాలక ఉన్నత పాఠశాల, నకాష్‌లోని పురపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్ రావు గ్రంథాలయ ఆవిర్భావ వికాసాలను, తాళపత్ర గ్రంథాలను పరిచయం చేశారు. సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయం కేవలం గ్రంథాలయం మాత్రమే కాదు, బ్రౌన్ నివసించిన బంగళా స్థానంలో ఏర్పడిన వారసత్వ విజ్ఞాన ఖని అని విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయంలో విలువైన పుస్తకాలతోపాటు, అపూర్వమైన తాళపత్రగ్రంథాలు, తామ్రపత్రం, తాళపత్రాలపై రాసే ఘంటాలు, చేతితో తయారుచేసిన కాగితం రాతప్రతులు, రాగి నాణాల వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి గ్రంథాలయానికి తీసుకురావడం పట్ల యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు, కులసచివులు ఆచార్య పి. పద్మ, సంచాలకులు ఆచార్య జి.పార్వతి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, యం. మౌనిక, సిబ్బంది, సాయిపేట పురపాలక ఉన్నత పాఠశాల తెలుగు స్కూల్ అసిస్టెంట్ సునీల్‌కుమార్, నకాష్ పురపాలక ఉర్దూ ఉన్నత పాఠశాల గణితం స్కూల్ అసిస్టెంట్ సయ్యద్ జమీల్, సైన్స్ టీచర్ కె.నయబ్ రసూల్, ఉర్దూ టీచర్ ఎస్.కె.నజీమా, విద్యార్థులు పాల్గొన్నారు.

హోలీ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో కడప నగరం శిల్పారామం వద్ద ఉన్న గిరిజన భవన్‌లో ఈ నెల 14న నిర్వహించబోయే హోలీ సంబరాల పోస్టర్‌ను మంగళవారం ఎస్‌పి ఇ.సి. అశోకకుమార్ ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శివనాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బంజారా ఉద్యోగులు, తండాల నుంచి వచ్చే రైతులు, మహిళలు, రాష్ట్ర, జిల్లా సంఘం ముఖ్య నాయకులు, వారి కుటుంబాలు సాంప్రదాయ పద్ధతిలో, బంజారా డ్యాన్సులతో, ఆనంద దయాకంగా అందరు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బంజారాలు ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయిలో ఎదగాలని, తాండ వాసులను చైతన్య పరిచి సమాజంలో కలిసిపోయి వ్యాపార, వ్యవసాయం వంటి వాటి పై శ్రద్ధ చూపించి ఆర్థికంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జగన్ రాథోడ్, రాష్ట్ర కార్యదర్శులు మూడే వెంకటస్వామి నాయక్, అర్జున్ నాయక్, ఢాకే నాయక్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌పి అశోక్‌కుమార్, బంజారా నాయకులు

చేతిరాతలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తొండూరు

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ ఎం.డి.మీరాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన రాష్ట్ర స్థాయి చేతిరాత పోటీల్లో తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఇద్దరు బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డులు, ఏడుగురు విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, చేతిరాత నిపుణులు మల్లేశ్వర రెడ్డిచే సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రమణారెడ్డి

ఉషాకిరణ్ విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - వేంపల్లె

రాయలసీమ జోనల్ స్థాయిలో జరిగిన అబాకస్ ఒలంపియాడ్‌లో ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఆర్యే ఎడ్యుటెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్ పోటీలు జరిగినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఒలంపియాడ్ పోటీల్లో ఏ కేటగిరిలో ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థులు హేమంత్, శివ కార్తీక్ అనే విద్యార్థులు జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించినట్లు చెప్పారు. వెంకట భవ్యశ్రీ, వైష్ణవి మూడవ స్థానంలో రాణించినట్లు తెలిపారు. విజేతలు బహుమతులు, జ్ఞాపికలను, సర్టిఫికెట్లు అందు కున్నట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన శివజ్యోతి, మల్లేశ్వరి, కల్యాణిని పాఠశాల కరస్పాండెంట్ రమణారెడ్డి అభినందించారు.

బాలుడి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మాట్లాడుతున్న విశ్వనాథ్

ప్రొద్దుటూరు పట్టణంలో వారాహి ప్రయివేట్ హాస్పిటల్‌లో బాలుడి మృతిపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయం వద్ద మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజ వర్గం గండికోటకు చెందిన 12 రోజుల బాలుడు ఆరోగ్యం సరిగాలేదని వారాహి హాస్పిటల్‌లో చేర్పించారన్నారు. హాస్పిటల్ యాజమాన్యం బాధితులతో డబ్బులు కట్టించుకొని తర్వాత బాలుడికి సిరియస్‌గా ఉందని, డబ్బులు పూర్తిగా కట్టించుకొని బాలుడు చనిపోతాడని చెప్పడం దారుణమన్నారు. హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే బాలుడు చనిపోయడని బాధితులు వాపో తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించక పోవడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే ప్రయివేట్ ఆసుపత్రులపై అనేక ఆరోపణలు వస్తున్నా యన్నారు. బాలుడి మృతిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. సమావేశంలో మణికంఠ పాల్గొన్నారు.

రాయితీతో వ్యవసాయ పరికరాలు

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని రైతులకు రాయితీపై పరికరాల సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎడిఎ కృష్ణమూర్తి తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక కోసం అర్హత ప్రమాణాలు విడుదలయ్యాయని తెలిపారు. గత అయిదేళ్లుగా సబ్సిడీ పథకం కింద వ్యవసాయ యాంత్రిక రుణ సబ్సిడీని పొందని ఎస్సి, ఎస్టీ మహిళలు, చిన్న సన్నకారు రైతులు అర్హులు అని తెలిపారు. ఇ-పంటలో నమోదు చేసుకున్న పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న వాస్తవ సాగుదారులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక కుటుంబం నుంచి కేవలం ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లబ్ధిదారుడికి ఒక పరికరం మాత్రమే అనుమతి ఉందన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైభవం.. కోటి గోటి తలంబ్రాల దీక్ష

ప్రజాశక్తి - సింహాద్రిపురం

తలంబ్రాలు తయారు చేస్తున్న మహిళలు

మండలంలోని గురిజాల గ్రామంలో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి ఆల యంలో కోటి గోటి తలం బ్రాల దీక్ష కార్యక్రమం వైభ వంగా నిర్వహించారు. మంగళవారం అర్చకులు మురళీమోహన్ శర్మ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్రం భద్రాచలంలో శ్రీరామనవమి పురస్కరించుకుని సీతారామ కల్యాణానికి సంబంధించిన తలం బ్రాలు రామ రామ కీర్తనల నడుమ తయారు చేశారు. శ్రీరామ భక్తమండలి ఆధ్వర్యంలో వడ్లను కోటి గోటి వేళ్లతో తయారు చేయాలనే లక్ష్యంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Before The District Consumer Disputes Redressal Commission : Nellore

C.C.No. 111 / 2024

Surapaneni Srinivasulu - Complainant

Vs

1. **MDH Wheel Private India Ltd.,**
Renault Car Show Room, NH-16, Sy.No.83, Opp.Jain Temple, Kakutur Village, Venkatachalam Mandal, SPSR Nellore District.
Rep.by its Branch Manager,
and 6 others - Opposite Parties

Notice

To,
Opp-2. MDH Wheels Pvt. Ltd.,
Renault Car Showroom, Sy.No.876/2B, 3B, 4B, NH-18, Bypass Chennai-Hyderabad, Ukkayapalli (Mandal) Patha Kadapa (Post), Kadapa-516001.
Rep.,by its Branch Manager.

పై నెంబరున కంప్లయినెంట్ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో మీపై కంప్లయింట్ దాఖలు చేసియున్నారు. సదరు కంప్లయింట్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే25-03-2025ది** కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన నెల్లూరు జిల్లా వినియోగ దారుల ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.హరిబాబు, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పి.హరిప్రసాద్, ఎం.ఎ., ఎల్.ఎల్.బి., & PGCCL.,
కంప్లయినెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

ఇంటర్ కళాశాలకు మోక్షమెన్నడో..!

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఇంటర్ కళాశాల భవనం

మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలకు మోక్షమెన్నడని మండల వాసులు ప్రశ్నిస్తున్నారు. కాలేజీ పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వేలాది రూపాయలు వెచ్చించి ప్రయివేట్ కాలేజీలకు వెళుతున్నారని పేర్కొం టున్నారు. వైసిపి ప్రభుత్వంలో రెండున్నర ఏళ్ల క్రితం కోటి రూపాయలతో కళాశాల నిర్మాణం మొదలెట్టారు. నేటికీ పూర్తికాని పరిస్థితి. మఠం మండలం నుంచి ప్రతి ఏడాది పదవ తరగతి పాసైన విద్యార్థులు వందల మంది దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తోంది. స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో మైదుకూరు, బద్వేల్ వంటి దూర ప్రాంతాలకు విద్యార్థులు వెళుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని, విద్యార్థులకు అన్ని వస్తువులు కల్పిస్తున్నామని చెబుతున్నా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలేకపోవడం బాధాకరమని ప్రజలు చెబుతున్నారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సొంత మండలంలో ప్రభుత్వ కళాశాల లేకపోవడంపై పలువురు విమర్శలు చేస్తు న్నారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి రానున్న విద్యా సంవత్సరానికి అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సహచర ఉద్యోగులతో కలిసి పనిచేయాలి

ఉద్యోగులకు ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న ఎస్‌సి రమణ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

సహచర ఉద్యోగులతో కలిసిమెలిసి పనిచేయాలని విద్యుత్ శాఖ ఎస్‌సి రమణ సూచించారు. జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని మంగళ వారం స్థానిక డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రమణ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్క లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్‌ల సేవలు అమోఘమన్నారు. వీరు విద్యుత్ సంస్థకు ముఖ్యులని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తోటి ఉద్యోగులతో కలిసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే న్యాయం చేస్తామని రమణ పేర్కొ న్నారు. అనంతరం పులివెందుల వెస్ట్, టౌన్‌లో పనిచేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, లైన్‌మెన్ అంజికి 2025 ఉత్తమ ప్రతిభ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇంజినీర్ ప్రసాద్ రెడ్డి, ఎడిఇ గురు మోహన్‌రెడ్డి, ఎడి నాగేంద్ర, ఎఇ జగదీష్ రెడ్డి, సబ్ ఇంజినీర్, సిబ్బంది

లైన్‌మెన్ పాత్ర ఎంతో కీలకం

ప్రజాశక్తి - సింహాద్రిపురం: విద్యుత్ శాఖలో లైన్‌మెన్ పాత్ర ఎంతో కీలకమైందని ఆ శాఖ ఎస్‌సి రమణ పేర్కొన్నారు. జాతీయ లైన్‌మెన్ దినోత్సవం పురస్క రించుకొని మండలానికి చెందిన బలపనూరు లైన్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్, రావుల కొలను లైన్‌మెన్ జగదీశ్వర్‌రెడ్డికి ఉత్తమ లైన్‌మెన్ అవార్డు అందజేశారు. అవార్డు పొందిన లైన్‌మెన్‌లు మాట్లాడుతూ తమ విధులను గుర్తిస్తూ ఉన్నత అధికారులు అవార్డు ప్రదానం చేయడం ఎంతో సంతోషించదగ్గ పరిణామమన్నారు. ఇదే స్ఫూర్తితో విధులను నిర్వహిస్తూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనీ డిఎస్‌పి భవాని

ప్రజాశక్తి - చాపాడు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ట్రైనీ డిఎస్పి భవాని సూచించారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా మంగళవారం సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తు తం అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా మహిళలు రాణి స్తున్నారన్నారు. సమాజంలో వివక్షతకు చోటులేదన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కష్టపడి చదివి ఉన్నతంగా రాణిం చాలన్నారు. విద్యార్థులకు ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చియ్యపాడు గ్రామంలో ఆరోగ్యకరమైన, సంతో షకరమైన మహిళలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సావిత్రమ్మ మాట్లాడుతూ మహి ళలు పౌష్టికాహారం తీసుకుంటే ఆ కుటుంబం ఆరోగ్యకరంగా ఉంటుం దన్నారు. మిల్లెట్స్, ఆకుకూరలు, ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విఒఎ క్రిష్ణవేణి, సర్పంచ్ శివ ప్రసాద్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, మహిళా పోలీస్ భువన, అంగన్వాడీ కార్యకర్త సరస్వతి, ఛాయా, శ్రీదేవి, గోవిందమ్మ పాల్గొన్నారు.

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మహిళలకు డిజిటల్ భద్రత అవసరం, ఆత్మరక్షణ ఒక ఎంపిక కాదు అవసరం, మహిళలకు పని ప్రదేశాల భద్రత, బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత- సవాళ్లు పరిష్కారాలు అంశాలపై పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మైదుకూరు డిఎస్‌పి జి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూన్నా రన్నారు. మహిళల పట్ల వివక్షత ఉండకూడదన్నారు. ఏవైనా అనుకోని ఇబ్బందులు ఎదురైతే తక్షణమే పోలీసులను సంప్రదించాలని సూచిం చారు. వక్తృత్వ పోటీలో విజేతలుగా నిలిచిన చంద్రిక, నాగశృతి, మహే శ్వరిని అభినందించారు. కార్యక్రమంలో అర్బన్ సిఐ హసన్, ఎస్ఐ సుబ్బా రావు, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, అనురాధ, లక్ష్మి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, అయ్యవారురెడ్డి, నరసింహారావు, నవనీశ్వర్‌రెడ్డి, చెన్న రాయుడు, శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముద్దనూరు : మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఒ ముకుందారెడ్డి అన్నారు. ముద్దనూరు ఐసిడిఎస్ సిడిపిఒ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బందికి సమావేశం నిర్వహించారు. మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మహిళలు, బాలికా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల ఫుడ్‌స్టాల్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం అపర్ణ దేవి, సూపర్‌వైజర్ ఉమారాణి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి.. విద్య, వైద్య ఆరోగ్య, రక్షణ, వాణిజ్య వంటి అనేక విభాగాల్లో ముందంజలో ఉండి అభివృద్ధి చెందాలని ప్రొద్దుటూరు డిఎస్‌పి భావన సూచించారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కడప జిల్లా పోలీస్ శాఖ, సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ, వికసిత ఫౌండేషన్ సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రొద్దుటూరు డిఎస్‌పి భావన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. డాక్టర్ వరుణ్, డాక్టర్ పద్మజ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ నజ్మా బీజన్, డాక్టర్ సుజాత మహిళలను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పోలీసుస్టేషన్‌కు వెళితే పలకరించే దిక్కులేదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సొమ్మును పోగొట్టుకొని అన్యాయానికి, మోసానికి గురై న్యాయం జరుగుతుందనే ఆశతో పోలీస్‌స్టేషన్‌కు వెళితే అక్కడ పలకరించే దిక్కులేదు. వెనుదిరిగే పరిస్థితి బాధితులకు కలుగుతోంది. వివరాలు ఇలా ఉన్నాయి.. శ్రీనివాస్ నగర్‌కు చెందిన ఓ మహిళ తన సమీప బంధువు శు భకార్యాలకు వెళుతున్నారని చెప్పడంతో తన వద్ద ఉన్న ఉంగరం రెండు సార్లు ఇచ్చింది. ఇచ్చిన ప్రతిసారి నిజాయితీగా తిరిగి ఇవ్వడంతో మూడవ సారి కూడా బంగారు ఆభరణాన్ని తిరిగి ఇస్తారని నమ్మకంతో ఇచ్చింది. కానీ తీసుకున్న వ్యక్తి తిరిగి ఇవ్వకపోగా బెదిరింపులకు దిగాడు. ఖంగు తిన్న ఆ మహిళ ఆందోళన వ్యక్తం చేసింది. పలుమార్లు అడిగినా ఫలితం లేకుండా తన భర్తకు తెలియకుండా ఆభరణాలు ఇవ్వడంతో ఎక్కడ భర్తతో ఇబ్బంది వస్తుందో అన్న ఆందోళనతో రెండు నెలల క్రితం ఆత్మహత్యాయత్నం చేసింది. సమీప బంధువు తెలుసుకొని ఫోన్ చేయడంతో ఆత్మ హత్యా యత్నాన్ని విరమించింది. ఈ క్రమంలో న్యాయం కోసమని మంగళవారం స్థానిక టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. జరిగిన విషయం అంతా అర్జీ రూ పంలో తీసుకెళ్లింది. పోలీస్‌స్టేషన్లో గంటలకొద్దీ నిలబడిన పలకరించే దిక్కు లేదు. చివరికి ఒకరి సిఫారసుతో సిఐని కలవగా ఎస్ఐని కలవమన్నారు. ఎస్ఐ వద్దకు వచ్చి కాళ్లు నొప్పి వచ్చేలా నిలబడినా నిర్లక్ష్యంగా వ్యవ హరించారని మహిళ ఆరోపించింది. తనని మోసం చేసిన వ్యక్తిని స్టేషన్‌కు పిలిపించి తనకు న్యాయం జరిగేలా చూస్తారనే ఆశతో ధైర్యం చేసి వెళ్లినా అక్కడ కూడా తనకు న్యాయం జరగలేదని వాపోయింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ పై ఉపన్యాసాలు తప్ప నిజంగా అమలు కావడం లేదని తెలుస్తోంది.

ఎస్ఆర్ఐటి డిప్లొమా విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ వీల్స్ ఇండియా లిమిటెడ్ అప్రెంటిస్ ఆర్ ట్రైనీ ఉద్యోగాల నిమిత్తం పాలిటెక్నిక్ ఇఇఇ ఫైనలియర్ విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ పాండురంగన్ రవి తెలిపారు. 18 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఎంపికైన వారికి కంపెనీ తరపున ఆఫర్ లెటర్స్ అందాయన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వేంకటేశ్వర రెడ్డి, హెచ్ఒడి లు, అధ్యాపకులు అభిందనందించారు.

అంధత్వ నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రొద్దుటూరు : అంధత్వ నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ మౌనిక సూచించారు. ఎస్‌పిసిఎం రామేశ్వరం పాఠశాలలో మంగళవారం 56 మందికి జిల్లా అంధత్వ నివారణ సంఘం ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆయా సీజన్‌లో అందుబాటులో ఉండే పండ్లు తీసుకోవాలన్నారు. భోజనంతోపాటు ప్రతిరోజు ప్రభుత్వం ఇచ్చే గుడ్డు, రాగిగంజి, చెక్కీలు తీసుకోవడం వల్ల ఆరోగ్య పుష్టి కలుగుతుందన్నారు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభి స్తాయన్నారు. అనంతరం ఆప్తాల్మిక్ అధికారి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో 10 శాతం మందికి దృష్టిలోపం ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. మేనరికం వివాహాలు అరి కట్టాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు సత్యబాబు మాట్లాడుతూ ప్రయివేట్ ఆస్పత్రులకు ధీటుగా కంటి పరీక్ష నిర్వహించి కళ్లద్దాలు ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిఒ శ్రీదేవి, ఎఎన్ఎంలు విజయకుమారి, రాధా, ఆశా లక్ష్మి పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

చక్రాయపేట : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్ర తెలిపారు. సురభి నాగలగట్టుపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం ఆమె మాట్లాడుతూ బాల్య వివా హాలు సాంఘిక దురాచారమన్నారు. బాల్య వివాహ రహిత సమాజం సాకారానికి కృషి చేయాలని ఆమె కోరారు. డాక్టర్ లావణ్య, ఎంపీహెచ్ఓలు రామకృష్ణ, ప్రసాద్, పబ్లిక్ హెల్త్ నర్స్ లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ కోరారు. మైదుకూరు ఎంఆర్‌సి ఆవరణలో మంగళవారం ఎస్‌టియు రీజియన్ సమావేశాన్ని కన్వీనర్ వెంకటేశ్వర రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 10 నెలలు కావస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్య ఒక్కటీ పరిష్కారం కాలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు కూశెట్టి పాలకొండయ్య, యాప రాల వెంకటసుబ్బయ్య, ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు బికె సురేష్, మైదుకూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, చెన్నకేశవ ప్రసాద్, సీనియర్ నాయకులు మీసాల మునెయ్య, ఆనంద్‌రావు, ఇ ఈశ్వరయ్య, రవీంద్రారెడ్డి, నాగరాజు, కుమార్, రమణకుమార్, నరసింహారాజు పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

చాపాడు : చిన్నగురువలూరులో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ మ్యాగీ మాట్లాడుతూ రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని సూచించారు. రైతులకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు పొందుతారన్నారు. సాగులో ఉన్న పొలాలను పరిశీలించి సూచనలిచ్చారు.

CHANGE OF NAME

I, Pothi Reddy Radika, W/o Avula Venugopal Reddy, R/at D. No:2-77,Ankalammagudur (V), Simhadripuram(M),YSR Kadapa Dist. Pin code 516484, AP. I have changed my name from Pothi Reddy Radika (Old Name Name) to Avula Radhika (New Name) Henceforth, I shall be known as Avula Radhika for all purposes.

సచివాలయం పార్కింగ్ చేసిన వాహనాలు

సచివాలయంలోకి దారేదీ..!

- ముందుభాగాన వాహనాల పార్కింగ్

ప్రజాశక్తి - ముద్దనూరు

రైతులు, విద్యార్థులు, ప్రజలు ఆధార్ నమోదు కోసం, పలు రకాల పనుల నిమిత్తం ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీలోని 1,2 సచి వాలయాలకు వస్తుంటారు. మండల కేంద్రం కావడంతో ప్రధాన కార్యాల యాలన్నీ ఉన్నాయి. స్థానిక, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు 1బి, ఆధార్, కుల, ఆదాయ, జనన, మరణాల ధ్రువీకరణ పత్రాల కోసం సచివాలయాలకు తిరుగుతుంటారు. సిబ్బంది, అవసరాల కోసం వచ్చిన ప్రజలు దారికి అడ్డుగా తమ వాహనాలను పెడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. గ్రంథాలయం సచివాలయం వెనుక ఉండడంతో అక్కడికి వెళ్లేందుకు పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయం ముందు వాహనాలు అడ్డుగా పెట్టడంతో లోపలికి వెళ్లేందుకు వద్ధులు, పిల్లలు, మహిళలు, పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ప్రజలు సచివాలయంలోకి వెళ్లేందుకు కార్యాలయం ఎదుట వాహనాలు అడ్డు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ప్రకృతి వ్యవసాయం.. లాభదాయకం

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన ఎరువులతో పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి సూచించారు. బడుగువారిపల్లె, అరవేటిపల్లె గ్రామాల్లో మంగళవారం ఎఒ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. ద్రవ జీవామృతం తయారు చేసే పద్ధతి, పని చేసే విధానం గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు చేసిన అలసంద పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి నుండి పంటను కాపాడుకోవడం కోసం పసుపు రంగు జిగురు, బ్లూ రంగు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులు ఇకెవైసి పూర్తి చేయించుకోవాలన్నారు. రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నుజహత్, రామసుధ, ముని భూపాలుడు, పుష్పావతి పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మహిళల భద్రత కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేశాయని ఎస్ఐ తులసి నాగప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక శ్రీవివేకానంద హైస్కూల్‌లో మహిళల భద్రత, ఆత్మరక్షణ అవసరం, కార్యాలయాల్లో మహిళల భద్రత, బహి రంగ ప్రదేశాల్లో మహిళల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రత పట్ల పురుషుల పాత్ర వంటి అంశాలపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.ఖాదర్‌వలి, డైరెక్టర్ జాఫర్, ప్రధానోపాధ్యాయురాలు షహనాజ్ బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాగరాజు

రతనాలసీమగా మార్చేందుకు ప్రయత్నించాలి

- రాష్ట్రాభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాయలసీమను రతనాలసీమగా మార్చే ప్రయత్నం స్థానిక ప్రజాప్రతినిధులే బాధ్యతగా తీసుకోవాలని ఈ నెల 9న ప్రొద్దుటూరులో ఉమ్మడి కడప జిల్లాస్థాయి చర్చా వేదిక నిర్వహిస్తున్నామని ఎపి రాష్ట్రాభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు తెలిపారు. ఆ మేరకు మంగళవారం ఆయన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాయలసీమను కరువు సీమగా ప్రకటించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక బడ్జెట్‌తో సీమకు 60 శాతం బడ్జెట్ అన్ని రంగాల్లో కేటా యించాలన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు ఎవి రమణ, అభివృద్ధి వేదిక సభ్యులు రామానుజన్‌రెడ్డి, గన్న పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఆర్‌టిపిపి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ఎపి జెన్కో ఎండి చక్రధర్ బాబును జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి కోరారు. మంగళవారం విజయవాడలో ఎండి కార్యాలయం లో ఎమ్మెల్యే , భూపేష్‌రెడ్డి రైతులతో కలిశారు. స్థానికంగా ఉన్న వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులతో కలిసి వారు ఎండితో మాట్లాడారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లింగాల : మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సత్యవతమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఈనెల 6లోగా చేసుకోవాలన్నారు.

'వ్యవసాయ యాంత్రీకరణ'ను సద్వినియోగం చేసుకోండి

జమ్మలమడుగు రూరల్ : వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలోని సన్న, చిన్నకారు రైతులకు ఎస్సీ,ఎస్టీ, మహిళా రైతులకు ప్రాధాన్యత కల్పిస్తూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద వివిధ రకాల యంత్ర పరికరాలను సబ్సిడీపై పంపిణీ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఘనంగా రామమునిరెడ్డి జన్మదిన వేడుకలు

వేంపల్లె : వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం బిసి సెల్ ప్రధాన కార్యదర్శి డక్కా రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆధ్వర్యంలో రామమునిరెడ్డి సతీమణి సునీతారెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పీరా సాహెబ్, వీరభద్ర, బాలకృష్ణారెడ్డి, మాబుషరీఫ్, ఆదినారాయణ, మడక శ్రీను, గండికోట శివ, రాము, శ్రీను, రాజా నాయక్, భాస్కర్, గిరి, కొండయ్య, రెడ్డికిషోర్, నవీన్, శివ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరు-ఎర్రగుంట్ల జాతీయ రహదారి పక్కన రిజర్వ్ ఫారెస్ట్‌లో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని ఆ ప్రాంతంలోని స్థానికులు గుర్తించి రూరల్ పోలీ సులకు సమాచారం అం దించారు. ఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్ఐలు మహమ్మద్ రఫీ, సురేష్, విఆర్వో అమ ర్నాథ్‌రెడ్డి వివ రాలు సేకరించి, పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తు న్నామని పోలీసలు తెలిపారు. గుర్తింపు కార్డుల వంటివి ఏమీ లేవని, కొంత నగదు, దువ్వెన, బట్టలు మాత్రమే ఉన్నాయని పోలీసులు తెలిపారు.